క్లుప్తంగా

రోడ్డు భద్రతా వారోత్సవాలు

ఖమ్మంక్రైం: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఏఎంవీఐ స్వర్ణలత తెలిపారు. జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని హోండా షోరూంలో ఉద్యోగులతో కలిసి రవాణాశాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఎంఎంవీఐలు సుమలత, కానిస్టేబుల్ సరిత పాల్గొన్నారు.

పోలీసుల ఆట విడుపు!

కూసుమంచి: నిత్యం విధి నిర్వహణలో తలామునకలవుతున్న పోలీసులు శనివారం కొద్ది సేపు క్రికెట్ ఆడి సేదదీరారు. మండలంలోని గట్టుసింగారం గ్రామంలో క్రికెట్ టోర్నీ కొనసాగుతుండగా కూసుమంచి ఎస్సై నాగరాజు, నేలకొండపల్లి ఎస్సై సంతోష్, ట్రెయినీ ఎస్సై అనిల్‌కుమార్ ఇతర సిబ్బంది గట్టుసింగారం క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడాక.. క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

ఏపీఎంకు సన్మానం

కామేపల్లి : కామేపల్లి మండల ఐకేపీ ఏపీఎంగా ఎనిమిదేళ్లు ఉత్తమ సేవలు అందించి బదిలీపై బోనకల్ మండలానికి వెళ్లిన ఏపీఎం కట్టా సురేంద్రబాబును శనివారం మండల ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఏపీఎం కందుకూరి శ్యామ్‌కుమార్, సీసీలు వీరభద్రం, మల్లయ్య, సరోజని, శ్రీను, ప్రసాద్, గ్రామ దీపికలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పూర్తి చేయాలి

కూసుమంచి: మండలంలో సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని కోరుతూ బీజేపీ నాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యాన శనివారం తహసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, విజయ్‌పాల్‌రెడ్డి, కోటి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి.మల్లేష్ ఆధ్వర్యాన కార్మికులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భూక్యా నర్సింహా కార్మికులు పాల్గొన్నారు.

అలరించిన 'ఆట కావాలా - పాట కావాలా'

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి నటించిన చిత్రాలపై మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యాన శనివారం రాత్రి నిర్వహించిన 'ఆట కావాలా – పాట కావాలా' మెగా షో ప్రేక్షకులను అలరించింది. ఈ సందర్భంగా గాయకులు ఎస్‌వీ రమణ, పంజా మాలతి, నాగస్వర్ణశ్రీ, సంధ్య, నాగసాయి, రామారావు కావేరిలతో పాటు సంతోష్ డ్యాన్స్ బృందం హంగామా చేశారు. మొగిలి గుణకర్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కన్వీనర్ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ, వైద్యులు తోట లక్ష్మణ్‌కుమార్, కూరపాటి ప్రదీప్‌కుమార్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణలతో పాటు కమర్తపు శ్రీధర్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలతో సహా బావిలో దూకేందుకు తల్లి యత్నం?

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురతండాకు చెందిన ఓ మహిళ అప్పుడే పాఠశాలకు వెళ్లి వచ్చిన తన ఇద్దరి పిల్లలను తీసుకుని బావిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు శనివారం బావి వద్దకు వెళ్లింది. పిల్లలు భయంతో ఏడవడంతో గమనించిన మిర్చి తోటలోని కూలీలు వెంటనే అక్కడకు చేరుకుని వారిని దూకకుండా అడ్డుకున్నారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు.

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం మామిళ్లగూడెం: జహీర్‌పుర మాదిగ యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోళ్ల ఈశ్వర్, గౌరవ సలహాదారులుగా జీడీ గోపాల్‌రావు, చంద్రయ్య, జి.వీరస్వామి, మనోహర్, శ్రీనివాసరావు, తోళ్ల ఉమామహేశ్వరావు, మేకల సూర్యప్రకాశరావులు ఎన్నికయ్యారు. ఖమ్మం 35వ డివిజన్‌లో యువజనం సంఘం స్థాపించి 69 ఏళ్లు పూర్తయినట్లు అధ్యక్షుడు ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పట్టెపు విజయ్, బచ్చలకూరి రాము, మొలుగూరి ధరణి, తంబర్ల వెంకటకర్ణ, ఏపూరి పూరి, తోళ్ల దినేష్ చంద్ర పాల్గొన్నారు.

బడి బయట పిల్లలపై సర్వే

రఘునాథపాలెం: మండలంలో బడి బయట పిల్లలపై గత రెండు రోజులుగా సర్వే చేపట్టారు. ఈనేపథ్యాన శనివారం మంచుకొండ జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలోని బూడిదంపాడు, సుకినితండా హ్యాబిటేషన్ పరిధిలో బడి బయట పిల్లలను గుర్తించినట్లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ తాళ్లపల్లి వెంకటరత్నం తెలిపారు. ఈనేపథ్యాన మంచుకొండ హ్యాబిటేషన్‌లో కాంప్లెక్స్ హెచ్ఎం ఆర్.కరుణకుమారి సమక్షంలో సర్వే నిర్వహించగా..ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఐదేళ్ల నుంచి 14ఏళ్ల లోపు విద్యార్థులను స్థానిక పాఠశాలలో, 15 నుంచి 19 ఏళ్ల మధ్య వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీలో, ఆడపిల్లలైతే కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో చేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎల్.రమణ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటుతోనే సమాజ మార్పు..

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



ఖమ్మంసహకారనగర్: ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఖమ్మంసహకారనగర్: ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల కమిషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా చేయాలనే ఉద్దేశంతో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ


నేలకొండపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పొట్టి శ్రీరాముల సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ జె.మానిక్‌రావ్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఆలస్యం మధుసూదన్‌రావు, బి.రవి, ఎన్నికల విభాగం జూనియర్ సహాయకులు జె.ఎస్.సింగ్, వివిధ శాఖల అధికారులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి


ర్యాలీలో పాల్గొన్న డీఆర్ఓ రాజేశ్వరి, విద్యార్థులు

ఖమ్మంరూరల్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన అందరూ ఓటు వేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని కోదాడ క్రాస్‌రోడ్‌లో గల తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా ర్యాలీ తీశారు. ఈ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.రాంప్రసాద్, ఆర్ఐలు ప్రసాద్, క్రాంతి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి హైస్కూల్‌లో ర్యాలీ, ప్రతిజ్ఞ


ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

కామేపల్లి: కామేపల్లి హైస్కూల్‌లో శనివారం విద్యార్థులతో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సై రోహిత్, ఏఓ తారాదేవి, ఆర్ఐ సక్రు, హెచ్ఎం శైలా తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ, మానవహారం


మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

తిరుమలాయపాలెం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం తిరుమలాయపాలెంలో భారీ ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఎస్ఐ కూచిపూడి జగదీష్, ఆర్ఐ వీరయ్య, కేజీబీవీ ఎస్ఓ రమాకుమారి, జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్‌రెడ్డి, హెచ్.ఎం విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్లకు సన్మానం...


సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు

ఖమ్మంవన్‌టౌన్: జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన భక్తరామదాసు కళాక్షేత్రంలో శనివారం 46వ డివిజన్ సీనియర్ ఓటర్లు కాటం కొమరయ్య, జట్ల కిష్టయ్యలను డీఎస్ఓ సునీల్ రెడ్డి, డీఈఓ సోమశేఖరశర్మ, ఎంఆర్ఓ రవిలు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన మేము కులపెద్దలుగా, కార్మిక సంఘ నాయకులుగా కొనసాగుతూ ఓటును సద్వినియోగం చేసుకుంటూ ఇతరులతోనూ ఓటు వేయిస్తున్నామని అన్నారు.

ఓటు హక్కుపై అవగాహన


గ్లోబల్ పాఠశాలలో నమూనా ఓటింగ్

కూసుమంచి: కూసుమంచిలో శనివారం తహసీల్దార్ కరుణశ్రీ ఆధ్వర్యాన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటును అమ్ముకోకుండా సమాజమార్పును తీసుకురావాలన్నారు. కూసుమంచిలోని గ్లోబల్-రెయిన్‌బో పాఠశాలలో ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. వారికి ఓటు ప్రాధాన్యతను కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ అహ్మద్ వివరించారు.

'బస్సు భవన్'కు తరలిరావాలి

ఖమ్మం మామిళ్లగూడెం: సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న సమ్మె నోటీస్ ఇవ్వడానికి హైదరాబాద్ బస్సు భవన్‌కు వందలాదిగా కార్మికులు తరలిరావాలని టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు పిలుపునిచ్చారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో రీజియన్ అధ్యక్షుడు గుడిబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకుమారి, రాష్ట్ర కార్యదర్శులు తిమ్మినేని రామారావు, కందుల భాస్కరరావు, గూడూరు సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరు రామచంద్రరావు, ఏడు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు జగన్నాథం, బుచ్చిబాబు, గోపాల్‌రావు, షేక్ నాగుల్‌మీరా, రమేష్ బాబు, సింగ్, విజయ్‌కుమార్, రమణారావు, అనిత, సలోమి, పద్మ, లాజర్,పెద్దిపాక. వెంకటేశ్వర్లు,కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీలకు అనుకూలంగా సవరణలు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సుల పథకంలో ఆర్టీసీలకు అనుకూలంగా సవరణలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు హనుమంతరావు, వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం ఖమ్మం డిపోలో రెండో రోజు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మొదటి షిఫ్టు నుండే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం), స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ అనుబంధం) సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ బ్యాడ్జీలు ధరించారు. ఈ సందర్భంగా ఖమ్మం డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆర్టీసీలే విద్యుత్తు బస్సులు కొని నడిపేలా సవరణలు చేయాలన్నారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల పథకం నేరుగా ఆర్టీసీలకు లాభం, తద్వారా ప్రజలకు ప్రయోజనం కలిగేలా ఉండాలన్నారు. అనంతరం సీఐటీయూ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ మాట్లాడగా.. కార్యక్రమంలో షేక్ సైదులు, బి.భాస్కర్, నరసింహాచారి, పుష్ప, ఉమారాణి, సత్యావతి, కల్పన, పద్మ, భాగ్యలక్ష్మి, రంగా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో ఫిర్యాదులు పరిష్కరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: రెవెన్యూ విభాగ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పదిహేను రోజుల్లోగా పరిష్కరించాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. శనివారం కేఎంసీ కార్యాలయంలో రెవెన్యూ మేళా నిర్వహించగా.. నగర ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, ఆర్ఓ జి.శ్రీనివాసరావులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించగా.. ఎక్కువగా వచ్చిన ఫిర్యాదుల వివరాలను కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతీ దరఖాస్తును పరిశీలించి సత్వరమే పరిష్కరించగలిగితే ప్రజల్లో మంచి భావన రావడంతో పాటు అధికారులపై నమ్మకం కలుగుతుందన్నారు. ఈ మేళాలో మొత్తం 80 ఫిర్యాదులు అందగా.. అందులో ఇంటి


అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

పన్నులు 64, నల్లా పన్నులు 16 వచ్చాయన్నారు. ఇంటి పన్నుల్లో అత్యధికంగా మ్యుటేషన్, రివిజన్ పిటిషన్, పేర్ల మార్పు, న్యూ అసెస్‌మెంట్, డబుల్ ఎంట్రీ వంటి సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్ఐలు రామారావు, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

ర్యాంప్‌ల తొలగింపు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో రోడ్లపైకి నిర్మించిన ర్యాంప్‌లు, డ్రెయిన్లపై నిర్మాణాల తొలగింపును కేఎంసీ అధికారులు వేగవంతం చేశారు. శనివారం పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వచ్చిన ర్యాంప్‌లు, డ్రెయిన్లపై ఏర్పాటు చేసిన పూల కుండీలు, గార్డెన్లు, ఇతర నిర్మాణాలను కేఎంసీ టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యాన తొలగించారు. ఈ ర్యాంప్‌ల నిర్మాణంతో చిన్నచిన్న వీధుల్లో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయన్నారు. ర్యాంప్‌లను యజమానులే సొంతంగా తొలగించుకోవాలని సూచించారు. అంతేకాక డ్రెయిన్లపై పూలకుండీలు, మొక్కలు నాటడం వంటి వాటితో డ్రెయినేజీల్లో మట్టి చేరి మురుగునీరు నిలిచిపోతుందని, వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు.

కేఎంసీకి డిప్యూటేషన్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా డిప్యూటేషన్‌పై శంకర్ వచ్చారు. ఇటీవల బదిలీల్లో భాగంగా కేఎంసీ నుంచి ఇల్లెందు ఎస్సైగా వెళ్లిన ఆయన తాజాగా కేఎంసీకి డిప్యూటేషన్‌పై వచ్చారు. శనివారం కమిషనర్ అభిషేక్ అగస్త్యను మర్యాదపూర్వకంగా కలిసి విధుల్లో చేరారు.

చెక్కుల పంపిణీ


నేలకొండపల్లి: చెక్కు అందిస్తున్న దయాకర్‌రెడ్డి

నేలకొండపల్లి/కూసుమంచి: నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లోని లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం అందజేశారు. నేలకొండపల్లి క్యాంపు కార్యాలయంలో 30 మందికి రూ.12,51,500ల విలువైన చెక్కులు అందించగా, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 54 మందికి రూ.16.45 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు నాగేశ్వరరావు, వెంకన్న, బొందయ్య, అంజిని తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందజేత

కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్‌లు, పలకలు, పెన్నులు తదితర సామగ్రిని శనివారం ఎంఈఓ రాయల వీరస్వామి అందజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుడినా పనిచేస్తున్న జీవీ కృష్ణకుమారి, తన మిత్రుడు రాయల కృపాలుడు వీటిని సమకూర్చగా.. విద్యార్థులందరికీ అందజేశారు.

హామీ నెరవేర్చాలి

తిరుమలాయపాలెం: బచ్చోడు మండల కేంద్రం ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా నేతలు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ చంద్ర అరుణ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బచ్చోడులో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి బచ్చోడు గ్రామాన్ని నూతన మండలం చేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు, మందుల రాజేంద్రప్రసాద్, అంగిరేకుల నరసయ్య, వేములపల్లి మల్లికార్జున్, తాటికొండ అనంత చారి, తిమ్మిడి హనుమంతరావు, గొర్రెపాటి రమేష్, ఆమంచి దయాకర్, జక్కుల యాదగిరి, వెంకటరమణ, మోహన్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం చేశారు..

ఖమ్మం మామిళ్లగూడెం: ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్టుకు అన్ని అర్హతలు ఉన్నా తనకు అన్యాయం చేశారని ఖమ్మానికి చెందిన రేగళ్ల యాదగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 19, 2024లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డ్రైవర్ పోస్టుకు నోటిఫికేషన్ విడుదల కాగా తాను దరఖాస్తు చేసుకున్నానని, అయినా వికలాగుడిగా పెన్షన్ తీసుకుంటూ, తనకంటే పదేళ్ల సీనియారిటీ, వయస్సు తక్కువున్న వ్యక్తిని ఎంపిక చేశారని, కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నాడు. అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ని డిమాండ్ చేశారు. ఖమ్మంలోని శనివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ఏళ్ల తరబడి యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నా విద్యార్థుల కల ఫలించడం లేదని తెలిపారు. అంతేకాక గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో అవస్థ పడుతున్నారని చెప్పారు. ఇవేకాక ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నా ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్, నాయకులు వినయ్, పృథ్వీ, సాదిక్, సందీప్, అశోక్, నసీర్, వరుణ్, మణికంఠ, రుత్విక్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కామేపల్లి: లారీ ఢీకొన్న తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం దుబ్బతండాకు చెందిన ఇస్లావత్ బాషా శుక్రవారం తన ద్విచక్రవాహనంపై భార్య సుజాతతో కలిసి మూల పోచారం స్కూల్‌లో పిల్లలను దింపి వస్తున్నాడు. ఈక్రమాన కామేపల్లి మండలం పాన్నేకల్ బుగ్గవాగు సమీపాన మూలమలుపు వద్ద డోర్నకల్ వైపు నుంచి లారీ అతివేగంగా వచ్చి ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బాషా, సుజాతకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108లో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా బాషా పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. ఈఘటనలో లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణలో మాదిగల జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలని, తాము ఎస్సీ వర్గీకరణ 7శాతం గల కృష్ణ మాదిగ డిమాండ్‌కు పూర్తిగా వ్యతిరేకమన్నారు. రాష్ట్ర నాయకుడు సోమా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బీజేపీకి ఓట్లు వేయించుకున్న ప్రధాని మోదీని పార్లమెంట్‌లో చట్టం చేయాలని కృష్ణ మాదిగ బీజేపీని ఎందుకు డిమాండ్ చేయలేదన్నారు. ఫిబ్రవరి 2న హైదరాబాద్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థి యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు గురుమూర్తి, శ్రీనివాస్, డక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు, మోటం సైదులు, వెంకటేశ్వర్లు, చర్మకారుల అధ్యక్షురాలు ఇటికల లత, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన సీపీ


జస్టిస్ శ్రీసుధకు మొక్క అందజేస్తున్న సీపీ సునీల్‌దత్


జస్టిస్ శరత్‌కు పూలమొక్క అందిస్తున్న టీజీవోస్, టీఎన్జీవోస్ బాధ్యులు

ఖమ్మంక్రైం/ఖమ్మం సహకారనగర్: జిల్లాకు శనివారం వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీసుధ, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్‌ను పోలీసు కమిషనర్ సునీల్‌దత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మంలోని ఎన్నెస్పీ గెస్ట్‌హౌస్‌లో వారికి సీపీ స్వాగతం పలికారు. ఏసీపీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే, జస్టిస్ శరత్, జస్టిస్ నగేష్‌ను టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కలిశారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదన శ్రీనివాసరావుతో పాటు తాళ్లూరి శ్రీకాంత్, రమణ యాదవ్, ఎర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ఖమ్మం స్పోర్ట్స్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్(వైఎంసీఏ) ఆధ్వర్యాన హార్వెస్ట్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను శనివారం మేయర్ నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువత చదువులో పడి ఆటలు మర్చిపోతున్న తరుణంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్ఆర్ఐ గేర కార్తీక్, వైఎంసీఏ అధ్యక్షుడు, కార్పొరేటర్ బీజీ.క్లెమెంట్, జనరల్ సెక్రటరీ సుధాకర్, కోశాధికారి శేఖర్‌రాజు, ఉపాధ్యక్షుడు శేఖర్‌బాబు, ఎం.గౌతమి శిల్ప, కె.జోర్డాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జేపీ.సత్యనందం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

క్రీడలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు



మాట్లాడుతున్న అర్జున అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి

ఖమ్మంఅర్బన్: క్రీడలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి తెలిపారు. ఖమ్మం పుట్టకోట రోడ్డులోని శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా పాఠశాలలో శనివారం జరిగిన వార్షిక క్రీడా పోటీల ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు. చదువుతో సమానంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ ఆమె ఈ స్థాయికి చేరడానికి దోహదం చేసిన అంశాలను వివరించారు. సీనియర్, జూనియర్స్ విభాగాల్లో బాలురు, బాలికలకు టెన్నిస్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా విజేతలకు సిక్కిరెడ్డి బహుమతులు అందజేశారు. తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. ఏటా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కరుణ సైదుబాబు, ఏజీఎంలు చేతన్ మాథుర్, జయప్రకాష్, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీల్లో బహుమతి


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

ఖమ్మంసహకారనగర్: ఖమ్మం కవిరాజ్‌నగర్‌లోని నారాయణ పాఠశాల 8వ తరగతి విద్యార్థి దారా మిథిలేష్ రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో బహుమతి సాధించాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్కేటింగ్ పోటీల్లో వివిధ విభాగాల్లో పాల్గొని బహుమతులు సాధించాడని పాఠశాల ఏజీఎం ఎస్.రాంకీ తెలిపారు. ఈసందర్భంగా మిథిలేష్‌ను ఏజీఎంతో పాటు ఆర్ఐ క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ అమలోద్భవి, కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్లు మాధవరావు, భువన్‌కుమార్, ఏఓ కిషోర్, పీఈటీ చందు శనివారం అభినందించారు.

మహిళలకు క్రీడాపోటీలు

నేలకొండపల్లి: మండల కేంద్రంలో మహిళలకు మండలి కస్తూర్బా మహిళా మండలి ఆధ్వర్యాన శనివారం వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్షురాలు గండికోట వెంకటలక్ష్మి మహిళలను ఉద్దేశించి మాట్లాడగా.. మహిళా మండలి బాధ్యులు శ్రీదేవి, ఉషారాణి, పెండ్యాల శ్రీమతి, ప్రమీలా, నాగమణి, అశ్విని, దివ్య, పూర్ణిమ పాల్గొన్నారు.

టీడీసీఏ అండర్-17 క్రికెట్ ఎంపికలు పూర్తి

ఖమ్మం స్పోర్ట్స్: తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన శనివారం నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-17 బాలుర క్రికెట్ ఎంపికలు రఘునాథపాలెం సీఐ ఉస్మాన్‌షరీఫ్ ప్రారంభించారు. ఈనేపథ్యాన జిల్లా జట్టుకు జి.గౌతమ్, టి.ప్రియాన్ష్, టి.ఇర్ఫాన్, ఎస్.అథాన్, పి.రామ్‌చరణ్, పి.యువన్ సిద్ధార్థ, ఆర్.హితిరేష్, ఏఎస్ఎస్ చందు, ఎస్.జాకీర్, ఎస్.కె.ముజాహిద్, ఎం.సాయి సాకేత్, బి.నిరంజన్, పి.లక్ష్మవెంకట్, బి.చరణ్, పి.గోపిచంద్, శ్రీకాంత్‌లు ఎంపిక కాగా ఈనెల 27 నుంచి 30తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా కోఆర్డినేటర్ ఎండీ మతిన్ తెలిపారు. మారుతి శ్రీనివాస్, ఎస్‌కె. ఇమ్రాన్, పవన్, రాములు పాల్గొన్నారు.